## 18 వ అధ్యాయము

# పరిచర్య వరాలు

మనలో ప్రతివానికిని క్రీస్తు అనుగ్రహించు వరము యొక్క పరిమాణము చొప్పున కృపయియ్యబడెను. పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని ***అపొస్తలులగాను***, కొందరిని ***ప్రవక్తలనుగాను*** కొందరిని ***సువార్తికులగాను***, కొందరిని ***కాపరులగాను, ఉపదేశకులనుగాను*** నియమించెను. మనమందరము విశ్వాస విషయములోను దేవుని కుమారుని గూర్చిన జ్ఞాన విషయములోను ఏకత్వము పొంది సంపూర్ణ పురుషులమగు వరకు అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణకు సమానమైన సంపూర్ణత కలవారమగువరకు ఆయన ఈలాగు నియమించెను (ఎఫెసీ 4:7, 11-13).

మరియు దేవుడు సంఘములో మొదట కొందరిని ***అపొస్తలులగాను***, పిమ్మట కొందరిని ***ప్రవక్తలగాను*** పిమ్మట కొందరిని ***బోధకులగాను*** అటు పిమ్మట కొందరిని ***ఉపకారములు చేయు*** వారినిగాను కొందరిని ***ప్రభుత్వము చేయు*** వారినిగాను ***నానా భాషలు మాట్లాడగల*** వారినిగాను నియమించెను (1 కొరింథీ 12:28).

అపొస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు, పాస్టరు లేదా బోధకుడుగా నియమించబడుటకు కొంతమంది విశ్వాసులకు పరిచర్య వరాలిచ్చాడు వీటినే **పరిచర్య వరాలు** అని అందురు. దేవుని పిలుపు మేరకేగాని ఎవరును ఈ పరిచర్యల్లో తమ్మును తాము నియమించుకోలేరు.

ఒక విశ్వాసి ఈ అయిదు పరిచర్యలలో ఒకటి కన్నా ఎక్కువ వాటిని చేపట్టడం అసాధ్యం, కాని దగ్గర దగ్గర ఒకే తరహా పరిచర్యల విషయములోనైతే ఇది సాధ్యపడుతుంది. ఉదాహరణకు, ఒక విశ్వాసి పాస్టరు స్థానములో ఉంటూ బోధకుడి పాత్రనుకూడా పోషించవచ్చు, లేదా ప్రవక్తగాను మరియు బోధకుడిగా కూడా వుండవచ్చు. అంతేకాని పాస్టరుగా మరియు సువార్తికుడిగా ఉండుట అసాధ్యం, ఎందుకంటే పాస్టరు తన స్థానిక సంఘాన్ని చూసుకుంటూ ఒకే స్థలములో ఉండవలసి వుంటుంది, అంతేకాని సువార్తికుడిలా తరచూ ప్రయాణిస్తూ ఏ ఒక్క సేవనూ పూర్తిగా నిర్వర్తించలేడు.

ఈ అయిదు పరిచర్యలు వివిధ కారణాలతో ఉద్దేశించబడినప్పటికిని ఇవన్నియు ఒక సామాన్యమైన ఉద్దేశ్యం నిమిత్తం సంఘానికి ఇవి అనుగ్రహించబడ్డాయి, “సేవ నిమిత్తము

పరిశుద్ధులను సిద్ధపరచుట" (ఎఫెసీ 4:12).[60] **సేవనిమిత్తం పరిశుద్ధులను సిద్ధపరచుటయే ప్రతి సేవకుని లక్ష్యమైయుండాలి**. కొన్నిసార్లు పరిచర్యలో వున్న సేవకులు తాము పరిశుద్ధులను సిద్ధపరచుటకు పిలవబడలేదు చర్చిలో ఉన్న సంఘస్థులను వినోదపరచుటకు పిలవబడినట్లుగా నడుచుకుంటుంటారు. ఈ అయిదు పరిచర్యల నిమిత్తము పిలువబడిన ప్రతి సేవకుడు, "సేవ నిమిత్తం పరిశుద్ధులను సిద్ధపరచవలెను" అనెడి విషయములో తాము ఎంత వరకు న్యాయం చేస్తున్నాం అన్నది నిత్యమూ తమ్మును తాము పరీక్షించుకుంటూవుండాలి. ఒకవేళ ప్రతి సేవకుడు ఆవిధంగా చేసినట్లయితే, తాము "పరిచర్యగా" పొరబడుతున్న అనేక కార్యకలాపాలను వారు చేపట్టటం మానుకోగలరు.

## కొన్ని పరిచర్యలు ఆదిమ సంఘానికే పరిమితమయ్యాయా?

సంఘానికి పరిచర్యవరాలు ఇంకా ఎంతకాలం ఇవ్వబడతాయి? సేవకులు, ప్రజలు దేవుని సేవ నిమిత్తం సంపూర్ణులగు చున్నంత వరకు అనగా తన రెండవ రాకడ వరకు యేసు వీటినిస్తాడు. సంఘం క్రొత్తగా క్రైస్తవులుగా మారి ఆత్మీయంగా ఎదిగేవారిని స్వీకరిస్తుంది మరియు మిగతావారందరూ ఆత్మీయంగా ఎదగటానికి అవకాశముంది.

బోధకులు సువార్తికులు అను రెండు పరిచర్యలు మాత్రమే ఇప్పుడున్నాయని కొందరంటున్నారు, ఈవిషయంలో దేవుడు తన ప్రణాళిక మార్చుకున్నాడా? లేదు మనకి ఇప్పటికి ఆదిసంఘంలో ఉన్నట్లు అపొస్తలులు, ఉపాధ్యాయులు, ప్రవక్తలు అవసరమే. అబద్ధికులకు మరియు అపరిశుద్ధులకు కాక కేవలం పరిశుద్ధులకే ఈ వరాలు యేసు యిస్తున్నాడు, అబద్ధసంఘములో ఈ పరిచర్య వరాలను నెరవేర్చుటకు బలహీన ప్రయత్నాలు మాత్రమే కనబడుతాయి (ఎక్కువగా పాస్టరులు మరియు కొందరు సువార్తికులు), కాని వీళ్ళని దేవుడు పిలిచినట్లు మరియు యేసు సంఘములో ఇచ్చిన అభిషేక వరాలను ఇవి పోలియున్నట్లు లేవు. వారు ఖచ్చితంగా పరిశుద్ధులను ఈపరిచర్య కార్యకలాపాలను చేయుటకు సిద్ధపరచుటలేదు, ఎందుకంటే వారు చెప్పే సువార్త పరిశుద్ధతను కలిగించటంలేదు! తాము క్షమించబడ్డారని ఆలోచించులాగా మోసం చేస్తోంది. మరియు ఆ మనుష్యులకు సేవచేయుటకు సిద్ధపడాలన్న ఆశకూడా లేదు. వారు తమ్మును తాము ఉపేక్షించుకొని వాళ్ళ సిలువను మోయాలన్న తలంపే వారికి పుట్టదు.

## నువ్వు పిలవబడ్డావని నీ కెలా తెలుసు?

సంఘంలోని ఈ పరిచర్యలో ఎదో ఒక దానికి పిలువబడ్డానని ఒక వ్యక్తి కెట్లా తెలుస్తుంది? మొదటగా ఆ (పిలువబడిన) వ్యక్తి దేవుని పిలుపును అనుభవి(స్పర్శి)స్తాడు. ఒక కార్యం నెరవేర్చాలనే భారం తనలో కలుగుతుంది. ఒక పరిచర్యలో సేవ చేయాలనే భారం దేవుడు కల్పిందే తప్ప ఎవరూ కాదు. ఆవ్యక్తి నిజంగా దేవుని చేత పిలువబడితే ఆకార్యం నెరవేర్చే వరకు తృప్తి చెందడు.

---

60 ఇంకోవిధంగా ఇలా చెప్పవచ్చు, "యేసు శిష్యులను చేయుట కొరకు"

ఇది ఒక వ్యక్తితో లేక ఒక కమిటీతో నియమించబడటంకాదు, దేవుడు పిలుస్తాడు.

రెండవది, నిజంగా పిలువబడిన వ్యక్తి దేవుని కార్యము నెరవేర్చడానికి దేవుడే అతనిని సిద్ధం చేస్తాడు. దేవుడు పిలిచిన కార్యాన్ని నెరవేర్చడినికి ఈ ఐదు పరిచర్యలలో దివ్యాభిషేకం ఉంది. ఇది దేనికైతే దేవుడు పిలిచాడో దానిని వారు నిర్వర్తించేలా చేస్తుంది. పిలుపుతో అభిషేకం వస్తుంది. అభిషేకం లేకపోతే పిలుపు లేదు. ఒకడు నాలుగు సంవత్సరాలు వేదాంత విద్య నభ్యసించి పరిచర్య సాగించవచ్చును గాని నిజమైన అభిషేకం లేనందువల్ల విజయుడవలేడు.

మూడవది, అతనికి ఉన్న ప్రత్యేకమైన వరాలను వాడుకోవటానికి దేవుడే అవకాశం ఇస్తాడని తెలుసుకుంటాడు. ఈ విధంగా అతను తను నిజాయితీపరుడని నిరూపించుకుంటాడు మరియు చిట్టచివరకు పెద్ద అవకాశాలు భాద్యతలు మరియు వరాలు అతనకి ఇవ్వబడతాయి.

ఒకవేళ ఒక వ్యక్తి ఈ అయిదు పరిచర్యవరాలలో ఒకదానికైనా అతనిలో ఒక ఆత్మీయ బలవంతం లేక పిలుపువున్నట్లుగా అనిపించకపోతే, లేక దేవుడిచ్చిన పనిని పూర్తిచేయుటకు ఒక ప్రత్యేకమైన అభిషేకం ఉన్నదని అనిపించకపోతే, లేక అతనిలో ఉన్నాయనుకున్న వరాలను వాడుకొనుటకు అవకాశం రాకపోతే ఆ వ్యక్తి దేవుడు పిలవని ప్రయత్నాలు చేయకూడదు. దానిబదులు అతను స్థానిక సంఘములో, తన పొరుగువారిమద్య లేక తను పనిచేసే స్థలంలో అతను ఒక దీవెనకరంగా ఉండులాగున ప్రయత్నించాలి. అతను ఈ ఐదు పరచర్యలకు పిలవబడకుండా ఉండినాగాని, దేవుడు అతనికి ఇచ్చిన వరాలను వాడటానికి పిలువబడ్డాడు, మరియు అతను తన నిజాయితీ నిరూపించుకోవటానికి కష్టపడాలి.

లేఖనాలు ఐదు పరిచర్యలను ప్రస్తావించనప్పటికీ, ఒక హోదాలో ఉన్న ప్రతీమనిషికి ఒకేవిధమైన పరిచర్య వుంటుందని ఎప్పుడూ అనుకోకూడదు. చాలా రకాల పరిచర్యలు ఉన్నాయని పౌలు వ్రాసాడు (1కొరింథీ 12:5). ఆయన చెప్పిన మాటలప్రకారం, ఒకే పదవిలో ఉన్న సేవకుల మధ్య తారతమ్యాలు వుండవచ్చు. అంతేగాక ఈపదవులకు వేరు వేరు స్థాయిల్లో ఉన్న అభిషేకం ఇవ్వబడుతుంది కనుక, మనం ఈ ప్రతీ పదవిని అభిషేకస్థాయిని బట్టి అభిషేకించవచ్చు. ఉదాహరణకు, కొందరు బోధకులు ఇతర బోధకులకంటే వేరేగా అభిషేకించబడుతున్నారని గమనిస్తాం. మిగతా పరిచర్యవరాలలో కూడా ఇది వాస్తవం. ఏ సేవకుడైన తన సేవ మీద ఎక్కువ అభిషేకం కుమ్మరించబడేటట్లు కార్యక్రమములు చేయగలుగుతాడు అని నేను స్వయంగా నమ్ముతున్నాను, ఎలాగంటే క్రమంగా తన నిజాయితినీ నిరూపించుకోవడం మరియు దేవునికి తనను తాను పూర్తిగా సమర్పించుకోవటం చేయడం.

## అపొస్తలునియొక్క పదవిని క్షుణ్ణంగా పరిశీలించటం

గ్రీకు భాషలోని (apostolos) అపోస్తలోన్ అను పదానికి తెలుగులో అపొస్తలుడు అని తర్జుమా చేశారు. అపొస్తలుడు అంటే (బయటికి) “పంపబడిన వాడు”. సంఘాలను స్థాపించడానికి దేవుని చేత పంపబడిన వాడే నిజమైన అపొస్తలుడు. అతడు దేవుని “గృహమునకు” ఆత్మీయ పునాదిని వేస్తాడు. అతడు ఒక “కాంట్రాక్టరు” లాంటివాడు.

అపొస్తలుడైన పౌలు ఇలా వ్రాస్తున్నాడు:

> మేము దేవుని జత పనివారమై యున్నాము. మీరు దేవుని వ్యవసాయమును దేవుడు (కట్టు) గృహమునై యున్నారు. దేవుడు నా కనుగ్రహించిన కృప చొప్పున నేను నేర్పరియైన శిల్పికారుని వలె పునాది వేసితిని. మరి యొకడు దాని మీద కట్టుచున్నాడు అని పౌలు తన గురించితానుచెప్పాడు (1 కొరింథీ 3:9-10).

నేర్పరియైన శిల్పకారుడు నిర్మాణ కార్యాలన్నిటిని పర్యవేక్షిస్తాడు. కట్టడాన్ని పరిరక్షిస్తాడు. అతడు నైపుణ్యము కలిగిన వడ్రంగి, సుతారు కాదు. అతడు వడ్రంగి, సుతారు పనిచేయ గలడేమో గాని వడ్రంగి అంత నైపుణ్యతతో కాదు. అట్లాగే సువార్తికుడు కూడ సంఘాన్ని ఏర్పాటు చేసేంత మట్టుకే ఒక నియమిత ప్రాంతంలో సువార్తికుడిగా లేక బోధకునిగా సేవ చేయగలడు. (అపొస్తలుడైన పౌలు ఒక ప్రాంతంలో కనీసం ఆరునెలలు నుంచి మూడు సంవత్సరాల వరకు ఉండేవాడు).

అపొస్తలుడు సంఘాల్ని స్థాపించుటలో నేర్పరి. ఆ సంఘాన్ని పరిరక్షిస్తూ విశ్వాసులను దేవుని మార్గములో నడిపిస్తాడు. తను నాటిన సంఘాన్ని చూచుకొనుటకు పెద్దలను/ కాపరులను/ పర్యవేక్షకుల్ని నియమించడం అతని బాధ్యత అవుతుంది (అపొ 14:21-23; తీతు 1:5 చూడుము).

## నిజమైన మరియు అబద్ధపు అపొస్తలులు

సంఘాల్లో అధికార కాంక్షగల కొంత మంది సేవకులు తమ్మును తామే అపొస్తలులుగా ఎంచుకొంటున్నారు. కాని చాలా మందికి పెద్ద సమస్యలున్నాయి. వారు సంఘాలు స్థాపించలేదు (లేదా ఒకటి, రెండు మాత్రమే స్థాపించారు కాబట్టి) పరిశుద్ధాత్మని వరాలను మరియు ఒక అపొస్తలునికి ఉండవలసిన అభిషేకం కలిగివుండరు, వారు తమను సంఘాల మీద అధికారం కలిగివుండుటకు అనుమతించే పాస్టరులను కనుగొంటారు. నీవు ఒక సంఘకాపరివైవున్నట్లయితే ఇటువంటి అధికార దాహమున్నవారిని తమ్మును తాము గొప్పవారిగి ఎంచుతున్న అపొస్తలుల చేత మోసగించబడకూడదు. వారు గొఱ్ఱెచర్మము కప్పుకున్న తోడేళ్ళు, మరియు డబ్బువెంట వెళ్ళువారు. అబద్ధపు అపొస్తలుల గురించి లేఖనాలు హెచ్చరించాయి ( 2 కొరింథీ 11:13; ప్రకటన 2:2 చూడుము). వారు తాము అపొస్తలుమని చెప్పుకొనుచున్నట్లయితే, వారు నిజమైన అపొస్తలు కారని చెప్పటానికి అది ఒక సూచనగావున్నది. వారి ఫలాలు వారు ఏమిటన్నది చెబుతున్నాయి.

ఒక బోధకుడు తన సొంత సంఘాన్ని స్థాపించి సంవత్సరాల తరబడి సేవచేసిన వాడు అపొస్తలుడు కాడు. అటువంటి వారిని బహుశ "అపొస్తలుడైన కాపరి" అని పిలవవచ్చు ఎందుకంటే వారు తమ సొంత సంఘాన్ని స్థాపించుకున్నారు కాబట్టి. అయినను వారు అపొస్తలుడిగ పిలువబడరు, ఎందుకంటే అపొస్తలుడనువాడు నిరంతరమూ సంఘాలను స్థాపిస్తూనే ఉంటాడు.

దేవునిచేత అభిషేకించబడి పంపబడిన వ్యక్తి "మిషనరీ" అని ఈ రోజుల్లో పిలవబడుతున్నవాడు, తన పిలుపునుబట్టి సంఘాలను స్థాపిస్తూ అపొస్తలుల సరసన నిలబడతాడు. అలా ఉండగా, బైబిలు పాఠశాలలను నెలకొల్పి, సేవకులను తర్ఫీదు చేయు కేంద్రాలు ఏర్పాటు చేయువారు అపొస్తలులు కాదు గాని వారు ఉపాధ్యాయులు అని పిలువబడతారు.

సూచక క్రియలు, అద్భుతాలు, మహత్కార్యముల ద్వార ఒక నిజమైన అపొస్తలుడి పరిచర్య గుర్తించబడుతుంది. అవి అతను సంఘస్థాపనలో పనిముట్లుగా ఉపయోగపడుతున్నాయి. పౌలు ఈ విధంగా వ్రాస్తున్నాడు,

> ఏలయనగా నేను ఏమాత్రపు వాడను కాకపోయినను మిక్కిలి శ్రేష్ఠులైన యీ అపొస్తలుల కంటే ఏ విషయంలోను తక్కువ వాడను కాను. సూచక క్రియలను అద్భుతములను మహత్కార్యములను చేయుట వలన అపొస్తలుని యొక్క చిహ్నములు పూర్ణమైన ఓరిమితో మీ మధ్యను నిజముగా కనపరచితిని (2 కొరింథీ 12:11-12).

ఒకని సేవలో సూచక క్రియలు, మహత్కార్యాలు లేనట్లయితే అతడు అపొస్తలుడు కాదు. నిజమైన అపొస్తలులు కనబడుట అరుదు మరియు వారు అపవిత్రమైన, అసత్యమైన సంఘములో ఉండరు. సువార్తతెలియని ప్రాంతాలలో నేను మరిముఖ్యంగా ఇలాటి వారిని గమనిస్తాను.

## అపొస్తలుని ఉన్నత స్థాయి

క్రొత్త నిబంధన రెండు పరిచర్య వరాల పట్టికల్లోను అపొస్తలుని పరిచర్య వరం మొదటిగా చెప్పబడుతున్నదంటే అది ఎంతో ఉన్నతమైన పిలుపైవుంటుందని ఇది తెలుపుతోంది (ఎఫెసీ 4:11, 1 కొరింథీ 12:28చూడుము).

మొట్ట మొదట్లోనే ఎవరూ అపొస్తలునిగా సేవ ప్రారంభించరు. ***రాను రానుగా*** ఒక వ్యక్తి అపొస్తలునిగా పిలువబడ వచ్చును. బోధలోను మరియు ఉపదేశించుట యందును తన్నుతాను మొదట నిరూపించుకోవాలి, అప్పుడు దేవుడు అతనికొరకు సిద్ధపరచి ఉంచిన స్థానాన్ని అతడు చేరుకోగలడు. తల్లి గర్భములో నుండగానే పౌలు అపొస్తలునిగా పిలువ బడ్డాడు కాని అనేక సంవత్సరాలు పూర్తిస్థాయి సువార్తికునిగా పనిచేసాడు (గలతి 1:15-2:1 చూడుము) ఒక ఉపాధ్యాయుడుగా మరియు ప్రవక్తగా తన సేవ ప్రారంభించాడు (అపొ 13:1-2 చూడుము) తర్వాత పరిశుద్ధాత్ముని చేత పంపబడినప్పుడు అతడు అపొస్తలుడిగా పదవోన్నతిని పొందాడు (అపొ 14:14).

బైబిలులో పౌలుతోపాటు ఇతర అపొస్తుల గురించి మరియు అసలైన పండ్రెండుమంది అపొస్తుల గురించి ప్రస్తావించబడుటను (అపొ 11:5-26, 14:14 రోమా 16:7 2 కొరింథీ 8:23, గలతీ 1:17-19, ఫిలిప్పీ 2:25 మరియు 1 థెస్స 1:1, 2:6 )లలో చూడగలము, (2 కొరింథీ 8:23లోను మరియు ఫిలిప్పీ 2:25లోను చెప్పబడిన **సంఘముల**

***దూత*** అను పదం గ్రీకు పదమైన **అపోస్తలస్** (apostolos)అను పదమునుండి అనువదింపబడింది). ఇది అపొస్తలు అనే స్థాయి కేవలం ఆ పంన్రెండుమందికే అన్న మాటను ఇది తొలగించివేసింది.

ఆ 12 మందిని "గొఱ్ఱెపిల్ల (యేసుని) అపొస్తలలుగా" పరిగణించవచ్చు. ఆ పంన్రెండు మందికి వెయ్యేండ్ల క్రీస్తుని పాలనలో పాలు ఉంటుంది (మత్త 19:28; ప్రక 21:14 చూడుము) అనూహ్య రీతిలో లేఖనాలు వ్రాసిన యాకోబు పేతురు, యోహాను లాంటి అపొస్తలులు బైబిలు వ్రాయుట పూర్తి అయింది కావున వారి అవసరత ఇపాడు లేదు. అయితే, అపొస్తుల గ్రంథములో వ్రాయబడిన ప్రకారం, పౌలు మరియు ఇతర అపొస్తలు చేసినట్లుగా, ఈనాడు సంఘాలు స్థాపించడానికి పరిశుద్ధాత్మచేత అభిషేకించబడిన అపొస్తలులు కావాలి.

## ప్రవక్తల పరిచర్య

దివ్యమైన వర్తమానం పొంది దైవావేశం వల్ల మాట్లాడు వాడే ప్రవక్త. అంటే సాధారణంగా ప్రవచన వరాలతో పాటు, ప్రకటిత వరాలు అనగా బుద్ధివాక్యం జ్ఞానవాక్య వరాల్లోనూ అతడు ఉపయోగ పడతాడు.

ఆత్మచిత్తానుసారం, ప్రవచన వరంతో దేవుని కొరకు వాడబడుతున్న విశ్వాసి ఎవరైన గాని, అతను అపొస్తలుడు అని అనిపించుకోడు. అన్నిటికంటే ముఖ్యంగా ప్రవక్త అనబడె వ్యక్తి అభిషేకంతో నింపబడి బోధించువాడును లేక ఉపదేశించువాడునై యుండవలెను. ఎందుకంటే పరిచర్య వరాల్లో ప్రవక్త స్థానము రెండవది (1 కొరింథీ 12:28 చూడుము). చివరకు ఫుల్‌టైమ్ సేవచేస్తున్న వ్యక్తికూడా తాను కొన్ని సంవత్సరాలు సేవచేస్తూ వచ్చిన పిదపే ప్రవక్త అని పించుకుంటాడు. అతడు ఆ స్థితికి చేరుకున్నాక, అద్వితీయ వరాలను పొందుకుంటాడు.

క్రొత్త నిబంధనలో ప్రవక్తలుగా చెప్పబడిన వారెవరనగా యూదా, సీలలు. వారు అంతి యొక సంఘానికి సుదీర్ఘ ప్రవచనం ప్రవచించారు.

> మరియు యూదాయు సీలయు కూడ ప్రవక్తలై యుండినందున
> పెక్కు మాటలతో సహోదరులనాదరించి స్థిరపరిచిరి (అపొ
> 15:32).

క్రొత్తనిబంధనలో చెప్పబడిన మరో ప్రవక్త "అగబు". (అపొ 11:27-28) లో ఇలా చదువుతాము:

> ఆ దినములయందు ప్రవక్తలు యెరూషలేము నుండి
> అంతియొకయకు వచ్చిరి. వారిలో అగబు అను ఒకడు నిలువబడి
> భూలోక మందంతట గొప్పకరవు రాబోవు చున్నదని ఆత్మద్వారా
> సూచించాడు. అది కౌదియ చక్రవర్తి కాలమందు సంభవించెను.

అగబు భవిష్యత్తుకు సంభందించిన జ్ఞానవాక్యం వరం పొందాడు. గాని భవిష్యత్తులో జరిగేదంతా అతనికి తెలియదు, పరిశుద్ధాత్ముడు బయలు పరిచినంతమట్టుకే అతను

ఎరిగియున్నాడు.

అగబు పరిరచర్యలో జ్ఞానవాక్య వరము వాడబడింది అన్నదానికి ఉదాహరణను అపొ 21:10-11 లో చూస్తాం, ఈసారి ఇతను పౌలు తరపున ప్రవచిస్తున్నాడు.

> మేమనేక దినములు అక్కడ ఉండగా అగబు అను ప్రవక్త యూదయ నుండి వచ్చెను. అతడు మా యొద్దకు వచ్చి, పౌలు నడికట్టు తీసికొని ఇది తన చేతులను, కాళ్ళను కట్టుకొని యెరూషలేములోని యూదులు ఈ నడికట్టుగల యూదుని ఈలాగు బంధించి అన్యజనుల చేతికి అప్పగింతురని పరిశుద్ధాత్మ చెప్పుచున్నాడనెను (అపొ21:10-11).

వ్యక్తిగత సలహాను ప్రవక్తల నుండి తీసుకొనుట క్రొత్త నిబంధన ప్రకారం ఒప్పేనా? కాదు. ఎందుకంటే ప్రతి ఒక్కరిలో పరిశుద్ధాత్మ ప్రేరణ ఉంటుంది. ఒక విశ్వాసి తన ఆత్మలో ముందే ఎరిగియున్న దానిని ప్రవక్త అనెడివాడు బలపరుస్తాడు. ఉదాహరణకు: అగబు పౌలుకు ఏమి సంభవిస్తుందో చెప్పాడే తప్ప అందును బట్టి పౌలు ఏమి చేయాలో సూచించలేదు.

అపొస్తలునిగా పిలువబడక మునుపు పౌలు బోధకునిగా, ఉపాధ్యాయు(శిక్షకు)నిగా సేవచేశాడు (అపొ 13:1). గలతీ 1:11-12 ప్రకారం దైవ ప్రకటన పొందాడు. ఇంకా ఎన్నో దర్శనాలుచూశాడు (అపొ 9:1-9, 18:9:10, 22:17-21; 23:11, 2కొరింథీ 12:1-4).

నిజమైన అపొస్తలతో పాటు, నిజమైన ప్రవక్తలను మనం అబద్ధ సంఘములో చూడము. అబద్ధపు సంఘం సీల, యూద అగబు లాంటి నిజమైన ప్రవక్తల్ని విస్మరిస్తుంది. ఎందుకంటే నిజమైన ప్రవక్తలు అబద్ధపు సంఘం యొక్క అవిధేయతను ఎత్తి చూపుతారు కాబట్టి దాని (అబద్ధపు సంఘాని) కి వారంటే ఇష్టముండదు. (అదేవిధంగా చిన్నాసియా సంఘాల్లోని తప్పుల్ని ప్రకటికుడైన యోహాను ఖండించాడు).

## బోధకుని పరిచర్య

1 కొరింథీ 12:28 పరిచర్య పట్టిక ప్రకారం ఉపాధ్యాయుని పరిచర్య ఉన్నత పిలుపులో మూడవది. బోధకుడు అనువాడు దేవుని వాక్యాన్ని బోధించటానికి అద్వితీయమైన శక్తితో అభిషేకించబడతాడు. ఒకరు బైబిలు వాక్యాలు చెప్పినంత మాత్రాన వారు క్రొత్త నిబంధన బోధకులు కాలేరు. అనేక మంది బోధించాలనుకొని బోధిస్తున్నారు, కాని బోధకుని పరిచర్యలో నిలబడిన వారు బోధించడానికి పరిశుద్ధాత్మ వరం పొందుతారు. అతనికి దేవుని వాక్యానికి సంబంధించిన మర్మాలు వెల్లడి చేయబడతాయి, కనుక అతను బైబిలు వాక్యాన్ని అందరూ అర్థం చేసుకునేలా అది వారికి వర్తించేలా బోధించగలడు.

క్రొత్త నిబంధనలోని బోధకుల పరిచర్యలో ఉదాహరణగ ఉన్నవాడు అపోల్లో. పౌలు తన పరిచర్యను మరియు అపోల్లో యొక్క బోధనా పరిచర్యను పోలుస్తూ ఈ విధంగా చెప్పాడు,

> నేను నాటితిని, ***అపొల్లో నీళ్ళు పోసెను***. వృద్ధి కలుగ జేసినవాడు దేవుడే....నేను పునాది వేసితిని, ***మరియొకడు దాని మీద కట్టుచున్నాడు*** ( 1 కొరింథీ 3:6,10)

అపొల్లో నాటలేదు, పునాది వేయలేదు గాని వాక్యమనే నీళ్ళతో మొక్కల్ని పెంచాడు, ఉన్న పునాది మీద గోడలు కట్టాడు.

> అపొ18:27 లో కూడ అపోల్లో గురించి ప్రసావించబడింది.
> తర్వాత అతడు అకయకు పోదలచినప్పుడు అతనిని చేర్చుకొనవలెనని సహోదరులు ప్రోత్సాహపరచుచు అక్కడి శిష్యులకు వ్రాసిరి. అతడక్కడికి వచ్చి కృపచేత విశ్వసించినవారికి చాలా సహాయము చేసెను. యేసే క్రీస్తు అని లేఖనములద్వారా అతడు దృష్టాంతపరచి, యూదుల వాదమును బహిరంగముగాను గట్టిగాను ఖండించుచు వచ్చెను.

అంతకుముందే క్రైస్తవులుగా మార్చబడిన వారికి అపొల్లో "గొప్ప సహాయం చేసెను" అనివుంది. అతని బోధ "శక్తివంతంగా" ఉండినది అని వర్ణించబడింది. దైవాభిషేకం పొందిన బోధ శక్తిగలగి యుంటుంది. అపొల్లో బోధ శక్తి గలిగినది.

అద్భుతాలు, మహత్కార్యాలు స్వస్థత పరచు వరం కన్నా బోధన చేయు వరం సంఘానికి చాలా అవసరం. అందుకనే 1 కొరింథీ 12:28లో వివరించబడిన పరిచర్య పట్టికలోని వాటికన్నా ముందుగా ఇది ప్రస్తావించబడింది.

> దేవుడు సంఘంలో ***కొందరిని మొదట*** అపొస్తలులు, ***రెండవది*** ప్రవక్తలు, ***మూడవది*** బోధకులు ***నాల్గవది*** అద్భుతాలు చేయువారు ***అయిదవది*** స్వస్థపరుచు వారినిగాను నియమించెను(1 కొరింథీ 12:28).

అయితే యాదృచ్ఛికంగా విశ్వాసులు స్వస్థత పరుచు వరానికే ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు గాని ఆత్మీయంగా బలపరుచు వాక్యాన్ని వినుటకు ప్రాముఖ్యత నీయటం లేదు.

బైబిలెల్లో బోధన ఉపదేశం మరియు బోధన గురించి ఉన్నది. శిక్షణ ఎక్కువగా సూచన, తర్ఫీదులతో కూడినది. బోధన ఆవేశం మరియు స్ఫూర్తిదాయకమైనది. సువార్తికులు ఉపదేశిస్తారు, బోధకులు మరియు పాస్టరులు బోధిస్తారు. అపొస్తలు బోధించటం మరియు ఉపదేశించటం చేస్తారు. అయితే కొంత మంది విశ్వాసులు శిక్షణ యొక్క ప్రాముఖ్యత విలువను గ్రహించుటలేదు. ప్రసంగీకులు వేగంగా గట్టిగా బోధిస్తున్నప్పుడే వారిపైకి పరిశుద్ధాత్మ అభిషేకం వస్తుందని కొందరు బావిస్తుంటారు! అది నిజం కాదు.

అభిషేకం పొందిన బోధకులలో ఉత్తమ ఉదాహరణ యేసు మాత్రమే. ఆయన పరిచర్యల్లో బోధకుడా అని పిలువబడేంత ఎక్కువగా ఆయన బోధించాడు. (మత్త 8:19; మార్కు5:35 యోహాను 11:28 చూడుము).

బోధన మరియు ఉపదేశం గురించి మరిఎక్కువగా తెలుసుకోవాలనుంటే, అపొ 2:42, 5:21, 25, 28, 42; 11:22-26; 13:1, 15:35, 18:11, 20:18-20, 28:30-31 రోమా

12:6-7; 1కొరింథీ 4:17, గలతీ 6:6; కొలిస్సు 1:28, 1 తిమోతి 4:11-16; 5:17, 6:2, 2 తిమోతి 1:11, 2:2 మరియు యాకోబు 3:1 చదవండి. బోధకులు మరి కఠినమైన తీర్పును పొందుతారు అని వివరంగా చెప్పబడింది. కనుక వారు తమ బోధన విషయంలో కడు జాగ్రత్తగా ఉండవలెను. వారు వాక్యము మాత్రమే బోధించవలెను.

## సువార్తికుని పరిచర్య

సువార్త బోధించడానికి అభిషేకం పొందిన వాడే సువార్తికుడు. అతని వర్తమానాలు విశ్వాసుల్ని పశ్చాత్తాపానికి మరియు యేసుక్రీస్తునందు విశ్వాసములోనికి నడిపించేదిగా ఉంటుంది. వారి పరిచర్యలో అద్భుతాలు కూడా మిళితమైవుండటంతో అవిశ్వాసులు ఆకర్షించబడి, అతని సువార్తలోని సత్యాన్ని అంగీకరిస్తారు.

ఆదిమ సంఘంలో అనేకమంది సువార్తికులున్నారనడానికి ఏ సందేహం లేదు. కాని అపొస్తలుల గ్రంథములో చెప్పబడిన ఫిలిప్పు మాత్రమే సువార్తికునిగా గుర్తించబడ్డాడు. అపొ 21:8లో **"సువార్తికుడైన ఫిలిప్పు** ఇంట ప్రవేశించి అతనియొద్ద ఉంటిమి" అని వ్రాయబడింది

బహుశ పరిచారికునిగా ఫిలిప్పు తన సేవను ప్రారంభించాడు అని చెప్పవచ్చు (అపొ 6:1-6 చూడుము). స్తెఫనుహతము చేయబడిన హింస కాలములో ఫిలిప్పు సువార్తికుని పరిచర్యలోకి పదోన్నతి నొందాడు. అతడు మొదట సమరయలో బోధించాడు.

> అప్పుడు ఫిలిప్పు సమరయ పట్టణము వరకును వెళ్ళి క్రీస్తును వారికి ప్రకటించు చుండెను. జనసమూహములు విని, ఫిలిప్పు చేసిన సూచక క్రియలను చూచినందున అతడు చెప్పిన మాటల యందు ఏక మనస్సుతో లక్ష్యముంచగా అనేకులను పట్టిన అపవిత్రాత్మలు పెద్ద కేకలు వేసి వారిని వదలిపోయెను. పక్షవాయు గలవారును కుంటివారును అనేకులు స్వస్థత పొందిరి. అందుకు ఆ పట్టణములో మిక్కిలి సంతోషము కలిగెను(అపొ8:5-8).

ఫిలిప్పుకు "క్రీస్తు" అనబడిన వర్తమానం మాత్రమే తెలుసు. ప్రభువును వెంబడించు శిష్యులను చేయడమే అతను గురిగా పెట్టుకున్నాడు. యేసును ఇతడు అద్భుతములు చేయువాడు, దేవుని కుమారుడు, ప్రభువు, రక్షకుడు, మరియు త్వరలో రానున్న న్యాయాధిపతి అని ప్రకటించుచుండెను. మారుమనస్సు పొంది యేసును వెంబడించమని ప్రజలను బ్రతిమలాడుతూ వచ్చాడు.

అంతేకాక ఫిలిప్పు తన సందేశాన్ని నిరూపిస్తూ సూచకక్రియలు మరియు అద్భుతాలతో బలపరిచాడు. సువార్తి కుని స్థానంలో నిలబడిన వానికి సూచక క్రియలు, అద్భుతాలు చేయుట, స్వస్థపరచుట వంటి వరాలు ఇవ్వబడతాయి. ఎందుకంటే వారు ప్రభువు సువార్తనే ప్రకటిస్తున్నారు.

అబద్ధపు సంఘానికి అబద్ధపు సువార్తికులు అబద్ధపు బోధలే చేస్తారు. ఈనాడు

ప్రపంచంలో అబద్ధపు సువార్తికులు కోకొల్లలు. అందుకే వారి సువార్తకు దేవుడు అద్భుతాలు స్వస్థత వరాల్ని జోడించడం లేదు. వారు నిజంగా క్రీస్తుగురించి బోధించరు. సువార్తనూ బోధించక పశ్చాత్తాపముతో పనిలేని రక్షణ సూత్రాన్ని మార్గాలను బోధిస్తారు. పాపంనుండి రక్షించలేని బూటకపు మార్పులోకి ప్రజలను నడిపిస్తారు. వారి తప్పుడు బోధలవల్ల విశ్వాసులు తిరిగి జన్మించలేరు. అట్లాంటి బూటకపు బోధకులు సాతాను సామ్రాజ్యాన్ని స్థాపించడానికి సాయపడ్తారు.

1 కొరింథీ 12:28 లో చెప్పబడిన పరిచర్యవరాలలో సువార్తికుని పరిచర్య గురించి ప్రస్తావించబడలేదు. కాని ఎఫెసీ 4:11 లో ఉంది. కాగా నేను అనుకుంటున్నాను "అద్భుతాలు మరియు స్వస్థత వరాలు" సువార్తికుడి పరిచర్యలో ఉపయోగపడతాయి, ఎందుకంటే అవి ఫిలిప్పు చేసిన సువార్త పరిచర్యలో ఉన్నాయి మరియు అవి సువార్త పరచర్యలో అద్వితీయంగా నిరూపిస్తూ బలపరుస్తాయి. గాని అవి సువార్తలో ఒక భాగం. అవి సహజంగానే సువార్తికుని సువార్తకు దైవాధికారాన్నిస్తాయి.

సువార్తికులమని చెప్పుకుంటూ వివిధ సంఘాలు దర్శించే వారు, ఆలయ కట్టడాలలోనే బోధిసున్నారు కాబట్టి వారు నిజమైన సువార్తికులు కారు. ఈ ప్రయాణ సేవకులు బోధకులు ఉపదేశకులు లేదా హెచ్చించువారై ఉండవచ్చును (రోమా 12:8చూడుము). కాని వారిది సువార్త పరిచర్య అనిపించుకోదు. అయితే అట్టివారిని దేవుడు తర్వాత సువార్తికులనుగా ఏర్పరచు కోవచ్చును.

సువార్తికుని పరిచర్య గురించి తెలుసు కోవడానికి అపొ 8:40 చదువుము. అందులో ఫిలిప్పు సేవను గూర్చి వివరించబడింది. అందులో పరిచర్యల పరస్పరం ఆధారపడుటను గమనించవచ్చు (అపొ 8:14-25 చూడుము). జనసమూహాలకు బోధించడమే గాక ఒకొక్కరికి కూడా పరిచర్య చేయుటకు ఫిలిప్పు దేవుని చేత నడిపించబడ్డాడు (అపొ 8:25-39 చూడుము).

సువార్తికులు మారుమనస్సు పొందిన వారికి బాప్తిస్మం ఇచ్చుటకు ఆదేశించబడ్డారు అంతేకాని కొత్త విశ్వాసులను పరిశుద్ధాత్మ బాప్తిస్మము లోనికి నడిపించుటకు ఆదేశించబడలేదు అని అనిపించుచున్నది. బాప్తిస్మ మిచ్చు బాధ్యత అపొస్తలుకు లేదా కాపరులకు/పెద్దలకు/ పర్యవేక్షకులకు ఇవ్వబడింది.

## పాస్టరుల పరిచర్య

మొదటి రెండు అధ్యాయాలలో బైబిలు ప్రకారమైన కాపరి పాత్రను సంస్థాపరమైన సంఘ కాపరి యొక్క పాత్రతో పోలుస్తూ వివరించాను. కాని కాపరుల పాత్రను గూర్చి చెప్పడానికి ఇంకా చాలావుంది.

కాపరులను గూర్చి లేఖనాలు చెప్పేవి పూర్తిగా అర్ధం చేసుకోవాలంటే కీలకమైన మూడు గ్రీకు పదాల అర్థం తెలుసుకోవాలి. గ్రీకు భాషలో అవి ***పోయ్‌మెన్*** (poimen) 2 ***ప్రెస్‌బుటెరాస్*** (presbuteros) 3 ***ఎపిస్కోపొస్*** (episkopos) అనగా వాటిని క్రమముగా అనువదిస్తే అవి 1. ***కాపరి*** 2. పెద్ద 3. ***అధ్యక్షుడు***.

క్రొత్త నిబంధనలో **పోయ్‌మెన్** అను పదం 18 వినియోగించబడింది అది 17 సార్లు **కాపరి** అను అర్ధం వచ్చునట్లు 1 సారి బోధకుడు అను అర్ధం వచ్చునట్లు ప్రయోగించబడింది. దీని క్రియా రూపమైన పదం (poimeno) **పోయ్‌మెన్** 11 సార్లు ఉపయోగించబడింది అది ఎక్కువగా **కాపరి** అని తర్జుమా చేయబడింది.

**ప్రెస్‌బుటెరోస్** అను గ్రీకు పదం 66 సార్లు క్రొత్త నిబంధనలో వినియోగంచబడి 60 సార్లు పెద్ద అను అర్ధంతో తర్జుమా చేయబడింది.

ఆఖరిగా **ఎపిస్కోపోస్** అను గ్రీకు పదం క్రొత్త నిబంధనలో 5 సార్లు అధ్యక్షుడు అను అర్ధం వచ్చునట్లుగా తర్జుమా చేయబడింది.

ఈ మూడు మాటలూ సంఘంలో ఒకే అర్ధాన్నిస్తున్నాయ్. అవి ఒకదానికొకటి పర్యాయ పదాలు. పౌలు సంఘాన్ని స్థాపించినప్పుడల్లా సంఘ పెద్ద (presbuteros) ల్ని ఏర్పాటు చేసేవాడు. వారు స్థానిక సంఘాల్ని చూసుకొనేవారు (అపొ 14:23, తీతుకు 1:5 చూడుము). వారే కాపరులు (poimen) అధ్యక్షులుగాను (episkopos) వ్యవహరించేవారు. ఉదాహరణ: అపొ 20:17 చూస్తే

> అతడు మిలేతునుండి ఎఫెసుకు వర్తమానము పంపి సంఘపు పెద్దలను (presbuteros) పిలిపించెను.

సంఘ పెద్దల్ని పిలిపించి వారికేమి చెప్పాడు?

> దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును **కాయుటకు** పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు **అధ్యక్షులనుగా** ఉంచెనో ఆ యావత్తుమందను గూర్చి మీ మట్టుకు మిమ్మును గూర్చి జాగ్రత్తగా ఉండుడి (అపొ 20:28).

ఈ మూడు మాటలు ఒకదానికొకటి పర్యాయ పదాలుగా ఎట్లా వాడబడ్డాయో గమనించండి. ఈ మూడు వేరువేరు పదములు గాదు. **కాపరులుగా** పనిచేయుచున్న **అధ్యక్షులు** మీరు అని పౌలు **పెద్దలకు** చెప్పాడు.

పేతురు తన మొదటి పత్రికలో

> తోటి పెద్దను క్రీస్తు శ్రమలను గూర్చిన సాక్షిని, బయలు పరచబడబోవు మహిమలో పాలివాడనైన నేను మీలోని పెద్దల (ప్రెస్‌బుటెరోస్)ను హెచ్చరించుచున్నాను. బలిమి చేతకాక దేవుని చిత్త ప్రకారము ఇష్ట పూర్వకముగాను, దుర్లాబా పేక్షతో కాక, సిద్ధమనస్సుతోను మీ మధ్యనున్న దేవుని మందను పై విచారాన్ని చేయుచు దానిని కాయుడి (పోయ్‌మాయనో). మీకు అప్పగింపబడిన వారిపైన ప్రభువులైనట్టుండక మందకు మాదిరులుగా ఉండుడి. ప్రధాన కాపరి ప్రత్యక్షమైనప్పుడు మీరు వాడబారని మహిమ కిరీటం పొందుదురు (1 పేతు 5:1-4).

మందను **కాయుమని** పేతురు **పెద్దలకు** చెప్పాడు. క్రియా పదముగా

వాడబడిన షెప్పర్డ్ అను ఇంగ్లీషు మాట ఏఫెసీ 4:11 లో కాపరి అను నామవాచకము నుండి వచ్చింది.

ఆయన కొందరిని అపొస్తలుల గాను, కొందరిని ప్రవక్తలగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని **కాపరులనుగాను** నియమించెను.

కావున పెద్దలు కాపర్లు ఒకటేనని నమ్మవలసియుంది. పౌలు తీతు 1:5-7 లో **పెద్దలు** (ప్రెస్‌బుటెరోస్) **అధ్యక్షులు** (ఎపిస్కొపోస్) అను మాటలను ఒకే అర్థం వచ్చునట్లుగా వాడాడు.

నేను నీ కాజ్ఞాపించిన ప్రకారము నీవు లోపముగా ఉన్నవాటిని దిద్ది, ప్రతి పట్టణములోను పెద్దలను నియమించు నిమిత్తమే నేను క్రేతులో నిన్ను విడిచి వచ్చితిని. అట్టివానిని పెద్దగా నియమింపవచ్చును.

కనుక పెద్దలు, అధ్యక్షులు, కాపరులు అను పదాలు ఒకే స్థాయిని సూచించడం లేదని హేతుబద్దంగా ఎవరూ వాదించలేరు. కొత్త నిబంధన పత్రికల్లో పెద్దలు, అధ్యక్షులను గూర్చి ఏది వ్రాసియున్నా అది కాపరినే సూచిస్తుంది.

## సంఘ పాలన

పై నుదహరించిన వాక్యాల్ని బట్టి పెద్దలకు, అధ్యక్షులు కాపరులకు సంఘాన్ని ఆత్మీయంగా నడపడమేగాక దాని మీద పరిపాలనాధికారం కూడ వారికివ్వ బడిందని విశదమౌతుంది. కావున సంఘ సభ్యులు వారికి విధేయులై యుండాలి.

మీకు దేవుని వాక్యము బోధించి మీపైని నాయకులుగా ఉండిన వారికి విధేయులై యుండిడి (హెబ్రీ 13:17 ).

దేవునికి విధేయుడవ్వని కాపరికి ఏవిశ్వాసి ఆ కాపరికి విధేయుడు అవసరం లేదు. అయితే కాపరి పాప రహితులని తలంచ కూడదు. తండ్రికి తన కుటుంబము మీద అధికారమున్నట్లే పెద్దలు అధ్యక్షులు కాపర్లకు కూడ సంఘం మీద అధికారముంది:

అధ్యక్షుడగువాడు నిందా రహితుడు సంపూర్ణ మాన్యత కలిగి తన పిల్లలను స్వాధీన పరచుకొనుచు. ***తన ఇంటివారిని బాగుగా ఏలువాడునై యుండవలెను.*** (1తిమో 3:2-5).

పౌలు ఇంకా ఏమని చెబుతున్నాడంటే

***బాగుగా పాలన*** చేయు పెద్ద (కాపర్లు, అధ్యక్షు) లను విశేషముగా వాక్యమందును ఉపదేశమందును ప్రయాసపడు వారిని రెట్టింపు సన్మానమునకు పాత్రులనుగా ఎంచవలెనని చెప్పాడు( 1తిమోతి 5:17)

సంఘ పెద్దలే సంఘ పాలకులు అనుటకు సందేహం లేదు.

## లేఖనాలకు వ్యతిరేకముగా ఉన్న సంఘ పెద్దలు

సంఘ పెద్దలున్నంత మాత్రాన వాళ్ళ సంఘాలు లేఖనం ప్రకారం ప్రవర్తించే సంఘాలు అని అనేక సంఘాలు విశ్వసిస్తున్నారు, అయితే సంఘ పెద్దలను గూర్చి వారికున్న

అవగాహన తప్పు. వారి సంఘ పెద్దలు సభ్యులలో నుండే ఎన్నుకోబడుతూవుంటారు మరియు ఆ పదవులు వారి మద్యే మారుతూవుంటాయి. అట్లాంటి వారిని సంఘ "పెద్దల కూటము" అంటారు. వారు లేఖనాల్లో నిర్వచింపబడిన పెద్దలు కాదు. పౌలు ఒక వ్యక్తి సంఘ పెద్ద అవటానికి చెప్పిన నియమాల ప్రకారం చూస్తే ఇది స్పష్టం అవుతుంది. పౌలు ఏమి వ్రాసాడంటే, ఒక సంఘపెద్ద సంఘంలో ఉపదేశిస్తూ, బోధిస్తూ మరియు పరిపాలిస్తూ ఆవిధంగా పూర్తికాల జీతము పొందే పదవిలో ఉంటాడు (1తిమోతి 3:4-5; 5:17-18; తీతుకు 1:9 చూడుము). "సంఘపెద్ద కూటమిలో" ఉన్న వ్యక్తులలో చాలా మందికి ఈ అర్హతలు ఉండవు. వారికి జీతాలు లేవు; వారు బోధించరు. ఉపదేశించరు; వారు దివారాత్రము సంఘం కోసం పనిజేయరు; మరియు వారికి సంఘాల్ని పాలించడం కూడ అంతగా తెలియదు.

స్థానిక సంఘాల్లో అన్నిటి కంటే పెద్ద సమస్య లేఖనములకు వ్యతిరేకమైన సంఘ పరిపాలన వలన జరుగుతుంది. తప్పుడు ప్రజలు సంఘాన్ని పాలిస్తే సమస్యలోసాయి. గొడవలకు రాజీలకు మరియు సంఘాన్ని నాశనం చేయటానికి ఇది అవకాశం ఇస్తుంది. లేఖనాలకు వ్యతిరేకమైన సంఘ పరిపాలన సాతానుకు స్వాగతం పలికే తివాచీ వంటిది.

నేను సంస్థాగత సంఘ కాపరులకు మరియు గృహసంఘ కాపరులకు వ్రాస్తున్నానని గ్రహిస్తున్నాను. కొన్ని లేఖనాలకు వ్యతిరేకమైన సంఘాల్లో సభ్యులనుంచి ఎన్నుకొనబడిన సంఘపెద్దలు ఉన్నారు. ఈ సంఘాలలో కొందరు సంస్థాగత సంఘ కాపరులు సేవచేస్తూవుండవచ్చు. ఈ లేఖనాలకు వ్యతిరేకంగా ఉన్నసంఘాలను తగువులేకుండా మార్చడం కష్టం.

దేవుని సహాయముతో లేఖనములకు వ్యతిరేకముగా పరిపాలించే సంఘాన్ని మార్చమని ఇలాంటి కాపరులకు నేను సలహా ఇస్తున్నాను. తాత్కాలికంగా వచ్చే ఈ తగువును సహించండి ఎందుకంటే ఇప్పుడు అతను ఏమి చేయకపోతే ముందు ముందు తగువులు చాలా వస్తాయి. తన సహనంతో అతను ఈ తాత్కాలికమైన తగువును జయించగలిగితే భవిష్యత్తులో వచ్చే తగువులను అతను తప్పించుకోగలడు. ఒకవేళ విఫలమైతే, అతను ఆరంభం నుండి లేఖన ప్రకారంగా ఉండే క్రొత్త సంఘాన్ని స్థాపించవచ్చు.

ఈ పరుగు పందెం ఎంత కష్టముగా ఉన్నప్పటికీ అతను దేవుని రాజ్యంలో దానికి తగిన ప్రతిఫలం పొందుతాడు. ప్రస్తుతం సంఘాన్ని పాలిస్తున్న పెద్దలు క్రీస్తుకు నిజమైన శిష్యులైతే, ఆ కాపరి వారిని సంఘ స్వరూపాల్ని మార్చటానికి ఒప్పించగలుగుతాడు. ఆ సంఘ కాపరి లేఖనాల ద్వార వారిని సున్నితంగా ఒప్పించగలిగినప్పుడు ఈ మార్పులు జరుగుతాయి.

## ఒకరి కంటే ఎక్కువ సంఘ పెద్దలా?

లేఖనాల్లో ప్రస్తావించబడిన పెద్దలు బహువచనంలో సంబోధించబడ్డారని సూచిస్తూ సంఘాన్ని ఒకే పెద్ద పాలించ కూడదని కొందరు వాదిస్తారు. నా ఉద్దేశ్యంలో ఇది నిజం కాదు. కొన్ని ప్రాంతాల్లో ఎక్కువ పెద్దలున్నారని బైబిలు చెబుతున్నా వారు ఒకే సంఘానికి చెందిన వారు కారు అని చెప్పటం లేదు. ఉదా అపొ 20:17 ఎఫెసీనుండి సంఘ పెద్దలను పౌలు

ప్రోగుచేసినప్పుడు వారు ఒకే సంఘంనుండి సమకూర్చబడలేదు. బహుశ ఎఫెసుహో చాలా సంఘాలుండవచ్చును. అనేక వేల మంది సభ్యుల్లో నుండి కొందరు ఏర్పాటు చేయబడి యుండవచ్చు.ఖచ్చితంగా ఒక్కొక్కరు ఒక్కో సంఘాన్ని పాలించి యుండవచ్చు (అపో 19-19). ఆవిధంగా ఎఫెసులో అనేక మంది సంఘస్థులు వుండవచ్చు కనుక ఒక్కో గృహసంఘాన్ని ఒక్కో సంఘపెద్ద చూసుకునేందుకు సాధ్యపడింది.

ఏదైన పనిచేయడానికి దేవుడు ఒక సభను ఏర్పాటు చేసినట్లు బైబిలుల్లో ఎక్కడా ఉదాహరణ గా చెప్పబడలేదు. ఐగుప్తునుండి ఇశ్రాయేలీయులను విడుదల చేయడానికి ఒక నాయకుడిగామోషే అనెడి ఒక వ్యక్తినే ఎన్నుకున్నాడు. ఇతరులు మోషేకు సహాయం చేయడినికి నియమించబడ్డారు. అయితే మిగతా వారందరు మోషే నాయకత్వము క్రింద ఉంటూ, వారిలో ఒక్కొక్కరు ఒక్కో గుంపును చూసుకునే బాధ్యతను కలిగియున్నారు. మాట వినబడే వారిలో ప్రతి ఒక్కరు ఒక్కో గుంపు మీద బాధ్యత నివ్వబడ్డారు. లేఖనాల్లో ఇటువంటి విధానం తరచూ కనబడుతూ ఉంటుంది. దేవునికేదైనా కార్యమున్నప్పుడు ఒక వ్యక్తిని పిలుస్తాడు. అతనికి సహాయం చేయడానికి ఇతరులని నియమిస్తాడు.

ఇరవై సభ్యులు గలిగిన చిన్న సంఘాన్ని పాలించడానికి దేవుడు ఒకే అధికారం కలిగిన సంఘ పెద్దలను పిలువలేదు. అలాచేస్తే వివాదాలకు తెరతీసినట్లు అవుతుంది.

అంటే ప్రతి చిన్న (గృహ) సంఘానికి ఒకే ఒక పెద్ద ఉండాలని కాదు. ఒకవేళ ఒకరికంటే
ఎక్కువమంది పెద్దలు సంఘంలో ఉంటే చిన్నవారు తక్కువ అనుభవం గలవారు ఎక్కువ అనుభవం గలవారికి విధేయులవుతారు. లేఖనాలపరంగా సంఘాలు అంటే ఇవి అంతేకాని బైబిలు పాఠశాలలుగా ఉండకూడదు. ఇవి యౌవనస్థులైన పాస్టరులకు / సంఘపెద్దలకు / అధ్యక్షులకు శిక్షణ ఇచ్చేవిగా వుంటాయి. కనుక సంఘమును చూచుకొనుటకు కొంతమంది పెద్దలు / కాపరులు/అధ్యక్షులు అబిలాషనీయం, అప్పుడు ఆత్మీయంగా ఉన్న యౌవనస్థులు ఆత్మీయంగా ఉన్న సంఘ పెద్దల ద్వారా మంచి శిక్షణను పొందే అవకాశం ఉంటుంది.

. "సమాన స్థాయిలో" వున్న సంఘపెద్దల చేత పర్యవేక్షించబడుతున్న సంఘాల్లో కూడా నేను ఇటువంటి అరుదైన సంఘటనను గమనించాను. ఈ సంఘాల్లో ఒకవ్యక్తి ఎల్లప్పుడూ ఇతరులచేత గౌరవాలు పొందుతుంటాడు. లేదా ఒకడు పెత్తనం చెలాయిస్తుంటే మిగత వారందరూ అతనికి లోబడుతూ ఉంటారు. తుదకు అది తగాదాలకు దారితీస్తుంది. ఈ కమిటీలు ఒక అధ్యక్షుడిని ఎన్నుకుంటాయి. ఈ కమిటీ సభ్యులు ఏదైనా ఒకపని తలపెట్టినప్పుడు వారికి ఒక నాయకుడు అవసరం అని అనుకుంటారు. ఈవిధంగా సంఘంలో ఇటువంటి పరిస్థితి నెలకొంటున్నది.

1తిమోతి 3:4-5లో సంఘ పెద్దల బాధ్యత తండ్రి బాధ్యతలతో పౌలు పోల్చాడు. సంఘ పెద్ద తన ఇంటిని సక్రమంగా పాలించు వాడై యుండాలి, లేనిచో వారు సంఘాన్ని నడిపించలేరు. అయితే సమాన స్థాయిగల ఇద్దరు తండ్రులు కుటుంబాన్ని ఏవిధంగా

నడిపించగలరు? సమస్యలొస్తాయి అని నేను అనుకుంటున్నాను.

కావున పెద్దలు / అధ్యక్షులు / కాపరులు ఐక్యంగా ఉంటూ సదవగాహన కలిగియుండి, సమస్య వచ్చినప్పుడు ఏకాభిప్రాయంతో తీర్చాలి. పౌలు వ్రాసిన "పెద్దలు" (1తిమోతి 4:14 చూడుము) బహుశా సంఘపెద్దల కూటమిగా ఏర్పడి ఉండగా, పరిచర్యవరాలను కలిగి ఉన్న ఇతరులు ఆ సంఘంలో ఉండి ఉంటారు. ఒకవేళ అందులో స్థాపించే అపొస్తలుడు ఉండినచో, సంఘకమిటీలోని  పెద్దలలో ఎవరైనా తప్పులు చేసినప్పుడు సమస్యలు ఎదురైనచో అతను కూడా సేవచేయవచ్చు. సంస్థాగత సంఘ కాపరులు త్రోవతప్పినచో, సంఘనిర్మాణ తీరు వలన సంఘంలో గొప్ప సమస్యలు ఎదురౌతాయి. ఇటువంటి సంఘాలను నడిపించుటకు పెద్ద పెద్దకట్టడములు మరియు వివిధ కార్యకలాపాలు అవసరం. అయితే గృహసంఘ కాపరి త్రోవతప్పినచో ఆ సంఘం తక్షణమే సమావేశం అవటం మానుకొని సంఘ సభ్యులు వేరే సంఘంలో చేరటానికి అవకాశముంది.

## సేవచేయుటకు అధికారం

దేవుడు కాపరులకు సేవ చేయడానికి మరియు సంఘాన్ని పాలించుటకు అధికారమివ్వడ మంటే సభ్యుల మీద పెత్తనం చేయడం కాదు. అతనికి ఆ హక్కు లేదు. అతడు వారి ప్రభువు కాదు. యేసుక్రీస్తే వారి ప్రభువు. సంఘస్థులు కాపరి యొక్క మందకాదు, వారు దేవుని మంద.

> బలిమి చేతకాక దేవుని చిత్త ప్రకారము ఇష్టపూర్వకముగాను దుర్లాభాపేక్షతో కాకా సిద్ధమనస్సుతోను మీ మధ్యనున్న దేవుని మందను పై విచారణ చేయుచు దానిని కాయుడి. ***మీకు అప్పగింపబడిన వారిపైన ప్రభువులై యుండక మందకు మాదిరులుగా ఉండుడి.*** ప్రధాన కాపరి ప్రత్యక్ష మైనప్పుడు మీరు వాడబారని మహిమ కిరీటముపొందుదురు (1 ప్రేతు 5:2-4) .

యేసు క్రీస్తు (న్యాయ) తీర్పు సింహాసనము యెదుట ప్రతి కాపరి తన సంఘాన్ని గూర్చి లెక్క చెప్పాలి.

ప్రత్యేకించి ఆర్ధిక సంబంధిత విషయాల్లో కాపరి / పెద్ద / అధ్యక్షుడు ఎవరైనా గాని ఒక్కరే వీటిని పర్యవేక్షించ కూడదు. ఏ కారణం చేతనైనా సంఘము నుండి చందాను ప్రోగు చేయవలసివస్తే ఇతరులను కూడా కలుపుకుని ఆ కార్యక్రమము చేపట్టాలి, అప్పుడు మనస్పర్థలకు తావు లేకుండా వుంటుంది.

## కాపరులకు జీతమివ్వడం

కాపరులు దివా రాత్రము సేవలో ఉంటున్నారు కనుక వారికి జీతమివ్వాలని లేఖనాల ద్వారా విశదమైంది. పౌలు ఇలా వ్రాశాడు:

> బాగుగా పాలన చేయు పెద్దలను విశేషముగా వాక్యమందును, ఉపదేశమందును ప్రయాస పడువారిని రెట్టింపు సన్మానమునకు

పాత్రులనుగా ఎంచవలెను. ఇందుకు- నూర్చెడియెద్దు మూతికి చిక్కము వేయవద్దు. పనివాడు తన జీతమునకు పాత్రుడు అని వ్రాశాడు (1 తిమో 5:17-18).

విషయం ఇక్కడ స్పష్టంగా చెప్పబడింది. పౌలు జీతము అను మాట కూడ వాడాడు. సంఘ పెద్ద, కాపరి, అధ్యక్షులు రెట్టింపు సన్మానానికి పాత్రులు అంటున్న అతని అస్పష్టమైన ప్రశంస సంధర్భాన్ని పరిశీలించనప్పుడు అర్థం అవుతుంది. సరిగ్గా ఆ వచనానికి ముందు వచనంలో సంఘ బాధ్యతల గురించి పౌలు వ్రాస్తున్నప్పుడు, ఏ దిక్కులేని విధవరాండ్రను ఆర్థికంగా ఆదుకోవాలి అని వ్రాశాడు, ఈ విధంగా ప్రారంభించాడు, "నిజముగా అనాథలైన విధవరాండ్రను సన్మానింపుము" (1 తిమోతి 5:3,16). ఈ సందర్భాన్ని బట్టి "సన్మానించు" అంటే ఆర్థిక సహాయము చేయుము అని అర్థం. సక్రమంగా పాలన చేయు పెద్దలు రెట్టింపు సన్మానానికి పాత్రులు, అనగా విధవరాండ్లకు ఇచ్చిన దానికంటే కొంచెం ఎక్కువ వారికి ఇవ్వాలి అని అర్థం ఒకవేళ వారికి పిల్లలు ఉన్నచో మరికొంత ఎక్కువగా ఇవ్వాలి

ప్రపంచంలో సంస్థాగత సంఘాలు (తుదకు పేద దేశాలుకూడా) తమ కాపరులను అవే పోషించు కుంటున్నాయి, కాని గృహసంఘాలు మరిముఖ్యంగా పశ్చిమ దేశాల్లోని గృహసంఘాలు వాటి కాపరులను అంతగా పోషించడం లేదు. పశ్చిమ దేశాల్లోని ప్రజలు గృహసంఘాలలో చేరుటకు మొగ్గుచూపటానికి గల కారణం వారు తిరుగుబాటు మనస్థత్వం గలవారై ఉంటారు మరియు తక్కువ షరతులున్న క్రైస్తవ సంఘం కోసం వెతుకుతున్నారు అని నేను అనుకుంటున్నాను. వారు చెబుతుంటారు, సంస్థాగత సంఘాల యొక్క బంధకాలనుండి తప్పించుకొనుట కొరకే గృహసంఘాల్లో చేరుతున్నాం అని అంటుంటారు కాని వాస్తవంగా వారు క్రీస్తుకు సమర్పించుకునే వాటి విషయంలో తప్పించుకోవటానికే చూస్తున్నారు. అర్థికపరమైన నిబంధనలు ఏవీ విధించని సంఘాలను మరియు తన శిష్యులనుండి క్రీస్తు ఆశిస్తున్న ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్న సంఘాలనే వారు కోరుకుంటున్నారు. ధనాన్నే దేవునిగా ఎంచుకొనె వారు పరలోకంలో ధనం కూర్చుకొనుటకు బదులు ఇహలోకంలో పోగుచేసుకొనుచూ ఆ విధంగా ధనమే దేవుడుగా భావిస్తున్న వారు క్రీస్తుకు నిజమైన శిష్యులు కారు (మత్తయి 6:19-24; లూకా 14:33 చూడుము). ఒకని క్రైస్తవ్యం అతని లోని ధనాపేక్షను తొలగించనిచో అతను క్రైస్తవుడే కాదు.

లేఖనాల ప్రకారం నడుస్తున్నామని చెప్పుకునే గృహ సంఘాలు తమ కాపరులను పోషించు కోవాలి అదేవిధంగా పేదలను ఆదుకుంటూ పరిచర్యలో సహకరించాలి. గృహ సంఘాలు జీతము ఇచ్చుటకు వాటికి ప్రత్యేకమైన సిబ్బంది ఉండదు మరియు అనవసరపు ఖర్చులు ఉండవు కనుక, ఇవి ఇచ్చుటలోను మరియు ఆర్థికపరమైన అన్ని విషయాల్లోను సంస్థాగత సంఘాలను అధిగమించాలి. ఇది, కాపరి పోషణ నిమిత్తం తమ దశమ భాగం ఇచ్చుటకు ఓ పదిమందిని ఏర్పరచాలి. పదిమంది 20% కానుకగా ఇస్తే కాపరి జీతానికి సరిపోతుంది.

## కాపర్లు ఏమి చేయాలి?

రక్షించబడిన వారికి సువార్త ఎవరు బోధించాలి? ఎవరు శుద్ధ జీవితం జీవించాలి? ఎవరు ప్రార్థించాలి? ఇతర విశ్వాసులను ఎవరు బలపర్చుతారు? రోగులను ఎవరు దర్శించాలి? రోగుల మీద ఎవరు చేతులుంచి స్వస్థ పరచాలి? ఇతరుల భారం ఎవరు మోయాలి? సంఘం కొరకు ఎవరు తమ వరాలను వినియోగించాలి? తన్ను తాను తగ్గించుకొని దేవుని రాజ్యం కొరకు ఎవరు త్యాగం చేయాలి? శిష్యులను ఏర్పరచి వారికి బాప్తిస్మం ఇచ్చి వారికి క్రీస్తు ఆజ్ఞలన్నిటిని పాటించాలి అని ఎవరు బోధించాలి? అసలు ఇవన్నీ ఎవరు చేయాలి? అను ప్రశ్నలను సంఘానికి వచ్చే ఒక సగటు వ్యక్తిని అడిగినట్లుగా ఊహించుకోండి.

అనేక మంది విశ్వాసలు ఆ ప్రశ్నలకు తడుపుకోకుండా "ఆ పనులు కాపరి చేయవలసినవి" అని వెంటనే జవాబిస్తారు. అయితే అవన్నీ కేవలం పాస్టరు మాత్రమే చేయాలా?

లేఖనాల ప్రకారం ప్రతి విశ్వాసి సువార్తను ఇతరులతో పంచుకోవాలి.

నిర్మలమైన మనసాక్షిగలవారై మీలో ఉన్న నిరీక్షణను గూర్చి
మిమ్మును హేతువు అడుగు ప్రతివానికిని సాత్వికముతోను
భయముతోను సమాధానము చెప్పుటకు ఎల్లప్పుడు సిద్ధముగా
ఉండుడి (1 పేతురు 3:15).

ప్రతి విశ్వాసి పరిశుద్ధ జీవితం జీవించాలి.

"నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై
యుండుడని వ్రాయబడియున్నది" మిమ్మల్ని పిలిచిన వాడు
పరిశుద్ధుడైవున్న ప్రకారం సమస్త ప్రవర్తనయందు మీరును పరిశుద్ధులై
యుండుడి (1 పేతురు 1:15-16).

ప్రతి విశ్వాసి ప్రార్థించవలసి యుంది:

ఎల్లప్పుడును సంతోషముగా ఉండుడి; యెడతెగక ప్రార్థనచేయుడి
(1 థెస్స 5:16-17).

ప్రతి విశ్వాసి తోటి విశ్వాసికి బుద్ధి చెప్పాలి, ధైర్య పరచాలి మరియు సహాయపడాలి:

సహోదరులారా.....అక్రమముగా నడుచుకొను వారికి బుద్ధి చెప్పుడి.
ధైర్యము చెడిన వారిని ధైర్య పరచుడి. బలహీనులకు ఊతనియ్యుడి.
అందరి యెడల దీర్ఘశాంతము గలవారై యుండుడి. (1 థెస్స 5:14)

పతి విశ్వాసి రోగులను దర్శించాలి:

నేను దిగంబరినై యుంటిని నాకు బట్టలిచ్చితిరి; రోగినైయుంటిని,
నన్ను చూడవచ్చితిరి; చెరసాలలో ఉంటిని నా యొద్దకు వచ్చితిరని
చెప్పెను (మత్తయి 25:36).

## మరియెక్కువ బాధ్యతలు

అంతేకాదు. ప్రతి విశ్వాసి రోగుల మీద చేతులుంచి స్వస్థపరచాలి:

**నమ్మిన వారివలన** ఈ సూచక క్రియలు కనబడును, ఏవనగా, నా నామమున దయ్యములను వెళ్ళగొట్టుదురు, క్రొత్త భాషలు మాటలాడుదురు, పాములను ఎత్తి పట్టుకొందురు, మరణకరమైనదేది త్రాగినను అది వారికి హాని చేయదు, **రోగుల మీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురని** వారితో చెప్పెను (మార్కు 16:17-18)

ప్రతి విశ్వాసి తోటి విశ్వాసుల భారాన్ని మోయాలి:

ఒకని భారముల నొకడు భరించి, యీలాగు క్రీస్తు నియమమును పూర్తిగా నెరవేర్చుడి (గలతీ 6:2)

ప్రతి విశ్వాసి ఒకరి యెడల ఒకరు కృపావరాల పరిచర్య చేయాలి:

మనకనుగ్రహింప బడిన కృపచొప్పున వేర్వేరు కృపావరములు కలిగిన వారమై యున్నాము గనుక ప్రవచనమైతే విశ్వాస పరిమాణము చొప్పున ప్రవచింతము, పరిచర్యయైతే పరిచర్యలోను, బోధించు వాడైతే బోధించుటలోను హెచ్చరించు వాడైతే హెచ్చరించుటలోను, పని కలిగి యుందము. పంచిపెట్టువాడు శుద్ధమనస్సుతోను, పైవిచారణ చేయువాడు జాగ్రత్తతోను, కరుణించువాడు సంతోషముతోను పని జరిగింపవలెను(రోమా 12:6-8).

ప్రతి విశ్వాసి తన్నుతాను ఉపేక్షించు కోవాలి, సువార్త విషయమై త్యాగం చేయాలి:

ఆయన తన శిష్యులను తన యొద్దకు పిలిచి నన్ను **వెంబడించ గోరువారు తన్ను తాను ఉపేక్షించుకొని** తన సిలువ యెత్తికొని నన్ను వెంబడింపవలెను. తన ప్రాణమును రక్షించుకొన గోరువాడు దానిని పోగొట్టు కొనును. నా నిమిత్తమును సువార్త నిమిత్తమును తన ప్రాణమును పోగొట్టుకొను వాడు దీనిని రక్షించుకొనును (మార్కు 8:34-35).

ప్రతి విశ్వాసి శిష్యులను చేసి వారికి బాప్తిస్మము యివ్వాలి, క్రీస్తు యొక్క ఆజ్ఞలకు విధేయత చూపెట్టునట్లుగా వారికి నేర్పించాలి.

కాబట్టి ఈ ఆజ్ఞలలో మిగుల అల్పమైన యొకదానినైనను మీరి, మనుష్యులకు అలాగున బోధించువాడెవడో వాడు పరలోక రాజ్యములో మిగుల అల్పుడనబడును. అయితే వాటిని గైకొని **బోధించు వాడెవడో** పరలోక రాజ్యములో గొప్ప వాడనబడును (మత్త 5:19).

కాలమును బట్టి చూచితే మీరు **బోధకులుగా ఉండవలసినవారై** యుండగా దేవోక్తులలో మొదటి మూల పాఠములను ఒకడు మీకు మరల బోధింపవలసి వచ్చెను. మీరు పాలు త్రాగవలసిన వారేగాని

బలమైన ఆహారము తినగల వారు కారు (హెబ్రీ 5:12).

కాబట్టి మీరు వెళ్లి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి. తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు, నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొన వలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను. (మత్తయి 28:19-20).[61]

ఈ బాధ్యతలన్నీ ప్రతి విశ్వాసికి ఇవ్వబడ్డాయి. అయితే సంఘ సభ్యులు వీటిని కేవలం కాపరి బాధ్యతలే అని అనుకుంటున్నారు! ఇందుకు బహుశ కాపరులే ఈ విధమైన అలోచన వారికి కలిగించియున్నారు.

## కాబట్టి కాపరులేమి చేయాలి?

ఈ బాధ్యతలన్నీ విశ్వాసులకివ్వ బడితే కాపరులేమి చేయవలసి యుంది? ***పరిశుద్ధ విశ్వాసులకు ఈ బాధ్యతలన్నీ చేయుటకు పిలవబడ్డారు*** (ఎఫేసీ 4:11-12 చూడుము). ***ధర్మనియములు మరియు ఉదాహరణలతో***(1 తిమోతి 3:2; 4:12-13; 5:17; 2 తిమోతి 2:2; 3:16-4:4; 1 పేతు 5:1-4 చూడుము) ***పరిశుద్ధ విశ్వాసులందరు క్రీస్తుని ఆజ్ఞలు గైకొనునట్లు చేయాలి*** (మత్తయి 28:19-20 చూడుము).

లేఖనాలు దీనికంటే స్పష్టంగా చూపెట్టలేదు. ప్రతి ఆదివార సంఘ ఉదయారాధనలకు వీలయినంతమందిని సమావేశ పర్చడం మాత్రమే బైబిలు ప్రకారమైన సంఘకాపిరి పనిగాదు. "క్రీస్తులో ప్రతివ్యక్తి సంపూర్ణులగునట్లు చేయుట" (కొలస్సు 1:28) ఆయన పని. బైబిలు కాపరులు జనుల చెవులకు దురదపుట్టించరు (2 తిమోతి 4:3 చూడుము); వారు దేవుని వాక్యమును ఆధారం చేసుకొని బోధిస్తారు, శిక్షణనిస్తారు, బుద్ధి చెబుతారు, ఉపదేశిస్తారు, తప్పుదిద్దుతారు మరియు హెచ్చరిస్తారు (2 తిమో 3:16-4:4 చూడుము).

కాపరి స్థానములో నిలబడు వారికి తిమోతికి వ్రాసిన మొదటి పత్రికలో పౌలు కొన్ని అర్హతలు నిర్దేశించాడు. పదిహేనులో పద్నాలుగు అతని గుణాలకు సంబందించినవి. అతని జీవితశైలి యొక్క ఉదాహరణ అతి ముఖ్యమని ఇది చూపిస్తోంది:

ఎవడైనను అధ్యక్ష్యపదవిని ఆశించినయెడల అట్టివాడు దొడ్డపనిని ఆపేక్షించుచున్నాడను మాట నమ్మదగినది. అధ్యక్షుడగువాడు నిందారహితుడును, ఏకపత్నీ పురుషుడును, మితానుభవుడును,స్వస్థ

---

[61] యేసు తమకు ఆజ్ఞపించిన వాటన్నిటికి విధేయత చూపాలని తమ శిష్యలకు యేసు శిష్యులు బోధించవలెనని చెప్పబడివుంటే, వారు తమ శిష్యులకు, ముందు వారు శిష్యులుగా మారమని చెప్పి వారికి బాప్తిస్మం ఇచ్చిన పిమ్మట యేసు ఆజ్ఞలకు విధేయత చూపవలెనని బోధించి ఉంటారు. కనుక శిష్యులను చేయటం, వారికి బాప్తిస్మం ఇవ్వటం, ఆజ్ఞల గురించి బోధించటం అనెడి ఈ పద్ధతి పారంపర్యంగా శిష్యుల యెడల నిత్యమైన కట్టడైయున్నది.

బుద్ధిగలవాడును, మర్యాదస్థుడును, అతిథిప్రియుడును, బోధింప దగినవాడునై యుండి, మద్యపానియు కొట్టువాడునుకాక, సాత్వికుడును, జగడమాడనివాడును, ధనాపేక్షలేనివాడునై, సంపూర్ణమాన్యత కలిగి తన పిల్లలను స్వాధీనపరచు కొనుచు, తన యింటివారిని బాగుగా ఏలువాడునై యుండవలెను. ఎవడైనను తన యింటివారిని ఏలనేరక పోయినయెడల అతడు దేవుని సంఘమును ఏలాగు పాలించును? అతడు గర్వాంధుడై అపవాదికి కలిగిన శిక్షావిధికి లోబడకుండునట్లు క్రొత్తగా చేరినవాడై యుండకూడదు. మరియు అతడు నిందపాలై అపవాది ఉరిలో పడిపోకుండునట్లు సంఘమునకు వెలుపటివారిచేత మంచి సాక్ష్యము పొందినవాడై యుండవలెను (1 తిమోతి 3:1-7).

క్రొత్త కాపరుల కోసం వెదికే సంస్థాగత సంఘాలు ఇచ్చే అర్హతలకు ఈ అర్హతలను పోల్చితే, చాలా సంఘాలకున్న ప్రథమ సమస్య తెలుస్తుంది. వారు ఒక కార్మికుడు / నిర్వాహకుడు / వినోదపరచువాడు / క్లుప్తంగాచెప్పే ప్రసంగీకుడు / అధికారి / మానసిక వైద్యుడు / కార్య నిర్వహనాధికారి / చందాలను ప్రోగుచేయువాడు / అందరికి స్నేహితుడు / కష్టజీవులు గురించే వెదకుతున్నారు. "సంఘ కార్యకలాపాలు నడిపించడానికి" వారికి ఒకరు కావాలి. కాని లేఖనాల నియమితుడైన కాపరి అన్నిటికి అతీతుడై అనింద్య గుణము కలిగి క్రీస్తుకు సంపూర్తిగా సమర్పించుకో వలసి యున్నాడు. అతడు ఒక నిజమైన సేవకుడై ఉంటాడు ఎందుకంటే అతని గుణాలు ఇతరులలో కనబడేలా చేయడం అతని లక్ష్యం. "నేను క్రీస్తును పోలి నడచుకొనుచున్న ప్రకారము మీరును నన్ను పోలి నడుచుకొనుడి" అని అతను తన సంఘానికి చెప్పగలగాలి (1 కొరింథీ 11:1).

కాపరుల యొక్క విధులను గురించి ఇంకా ఎక్కువ తెలుసుకోవాలంటే అపొ 20:28-31; 1 తిమో 5:17-20; మరియు తీతుకు 1:5-9 చూడండి.

## పరిచారకుడి పరిచర్య

అఖరిగా పరిచారకుని పని గురించి క్లుప్తంగా చెబుతాను. స్థానిక సంఘంలో కాపరిస్థానం తర్వాత పరిచారకుని స్థానం మాత్రమే ఉంది మరియు ఇది పంచవరాల సువార్త ప్రణాళికలో లేదు. సంఘ పెద్దలకు ఉన్నట్లుగా పరిచారికులకు పరిపాలనాధికారం లేదు. **పరిచారకుడు** అను పదానికి గ్రీకు మూలం దియకొనొస్ (diakonos), అనగా "పరిచారికుడు."

యెరూషలేము సంఘములో ఉన్న విధవ రాండ్రకు ఆహారం పంచు నిమిత్తం ఏర్పాటు చేయబడిన ఏడుగురు పరిచారికులు మొట్ట మొదటగా నియమితులైన వారు (అపొ 6:1-6 చూడుము). వారు సభ్యుల చేత ఎన్నుకోబడి మరియు అపొస్తలుల ద్వారా నియమితులైనారు. వారిలో కనీసం ఇద్దరు, ఫిలిప్పు మరియు సైఫను, దేవుని చేత గొప్ప సువార్తికులుగా పదవోన్నతిని

పొందారు.

పరిచారకుల గురించి 1 తిమోతి 3:8-13 మరియు ఫిలిప్పీ 1:1 లో చెప్పబడింది. పరిచారిక స్థానానికి ఆడవారునూ మగవారు ఉండవచ్చును (1 తిమోతి 3:11 చూడుము).

